9

# తగని స్త్రీని వివాహమాడిన రాజు

## ఇశ్రాయేలు రాజైన అహాబు

## (1 రాజులు 16:29-22:37)

అహాబు, ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలును పరిపాలించిన రాజులలో ఒకడు. ఉత్తర రాజ్యపు మొదటి రాజైన యరొబాము మరణించక ముందు, అతని వరుస (సంతానం) లో ఎవరూ రాజుగా కొనసాగరని ప్రవచించాడు. యరొబాము మరణము తరువాత అతని కుమారుడైన నాదాబు అతని స్థానములో పరిపాలించాడు (1 రాజులు 14:20). తరువాత బయెషా నాదాబును చంపి తన్ను తాను రాజుగా చేసుకొని, యరొబాము కుటుంబీకుల నందరిని నాశనం చేశాడు (1 రాజులు 15:25-30). బయెషా తరువాత అతని కుమారుడు ఏలా రాజ్యానికి వచ్చాడు (1 రాజులు 16:8) తరువాత, ఏలా సైన్యములో ఒక అధికారియైన జిమ్రీ, అతనిని హత్య చేసి సింహాసనాన్ని చేజిక్కించుకొన్నాడు (1 రాజులు 16:9, 10). జిమ్రీ కేవలం ఒక వారం రోజులు మాత్రమే పరిపాలించాడు, తరువాత అంతర్యుద్ధం సంభవించింది. ఒమ్రీ, జిమ్రీని చంపి ఇశ్రాయేలు వారి మీద రాజయ్యాడు. పండ్రెండు సంవత్సరాలు పరిపాలనానంతరం అతని కుమారుడైన ఆహాబు అతని స్థానములో వచ్చాడు (1 రాజులు 16:29). ఇతను ఇశ్రాయేలీయుల ఏడవ రాజు తరువాత అతని కుమారుడైన అహజ్యా అతని స్థానములో రాజయ్యాడు. క్రీ.పూ. తొమ్మిదవ శతాబ్దపు మధ్యకాలంవరకు అహాబు జీవించాడు

*విజయవంతమైన రాజు.* విభజింపబడిన రాజ్యాల కాలంలో రెండు రాజ్యాల రాజులలో *విజయవంతమైన రాజు* అహాబు, అధిక విజయవంతమైన వాడని ఆధారాలు సూచిస్తున్నాయి. (1) అతని కాలములో రాజుల ద్వారా గొప్ప రాజులలో ఒకడని గుర్తింపబడిన ఒమ్రీ కుమారుడు అహాబు. (2) ఐక్య రాజ్యము లేక విభజింపబడిన రాజ్యములోని రాజుల వలే కాక, ఆహాబు ఒక్కడే దగ్గరలోని ఇతర దేశాల శాసనలలో లిఖింపబడ్డాడు.[1] (3) ప్రాముఖ్యమైన విజయాలతో బైబిలు ఇతని ప్రతిష్టతను పెంచింది. 1 రాజులు 20:1-21లో, సిరియా రాజైన బెన్హదదు దండెత్తినప్పుడు, అహాబు ఇశ్రాయేలు నుండి సైన్యాన్ని తీసుకొని అతనిని వెళ్ళగొట్టాడు, 1 రాజులు 20:22-43లో, అహాబు, సిరియనులను, బెన్హదదును ఓడించాడు, అయినప్పటికి, ఈ సారి అతడు బెన్హదదును తప్పించుకొని పోనిచ్చినందున నిందింపబడ్డాడు (1 రాజులు 20:42). (4) అహాబు కథయొక్క ప్రాముఖ్యాన్ని తెలుపుటకు ఆరున్నర అధ్యాయాలు అతని కథను చెప్పినట్లు కనిపిస్తుంది.[2] ఈ వాస్తవాలన్ని అహాబు బలవంతుడైన రాజని సూచిస్తున్నాయి.

*దుష్టుడైన రాజు.* అయితే, దైవ ప్రేరితమైన, అహాబు విలువ వ్యతిరేకంగా ఉంది:

> యూదా రాజైన ఆసా యేలుబడిలో ముప్పదియెనిమిదవ సంవత్సరమున ఒమ్రీ కుమారుడైన అహాబు ఇశ్రాయేలువారికి రాజై షోమ్రోనులో ఇశ్రాయేలువారిని ఇరువది రెండు సంవత్సరములు ఏలెను. ఒమ్రీ కుమారుడైన ఆహాబు తన పూర్వికులందరిని మించునంతగా యెహోవా దృష్టికి చెడుతనము చెసెను.
>
> నెబాతు కుమారుడైన యరొబాము జరిగించిన పాప క్రియలను అనుసరించి నడుచుకొనుట స్వల్ప సంగతియనుకొని, అతడు సీదోనీయులకు రాజైన ఎత్బయలు కుమార్తెయైన యెజెబెలును వివాహము చేసుకొని బయలు దేవతను పూజించుచు వానికి మ్రొక్కుచునుండెను. షోమ్రోనులో తాను బయలునకు కట్టించిన మందిరమందు బయలునకు ఒక బలిపీఠమును కట్టించెను. మరియు ఆహాబు దేవతాస్తంభమొకటి నిలిపెను. ఈ ప్రకారము అహాబు తన పూర్వికులైన ఇశ్రాయేలు రాజులందరికంటె ఎక్కువగా పాపము చేసి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు కోపము పుట్టించెను (1 రాజులు 16:29-33).

అహాబు ఏమి తప్పు చేశాడు? ప్రాథమికంగా, అతడు ప్రాణాంతమైన తప్పు చేశాడు: *అతడు తగని స్త్రీని – యెజెబెలును వివాహం చేసుకొన్నాడు!* తరువాత మొదటి రాజులలో మనమిలా చదువుతాము:

> తన భార్యయైన యెజెబెలు ప్రేరణచేత యెహోవా దృష్టికి కీడు చేయ తన్నుతాను అమ్ముకొనిన అహాబువంటి వాడు ఎవ్వడును లేడు. ఇశ్రాయేలీయుల యెదుట నిలువకుండ యెహోవా వెళ్ళగొట్టిన అమ్మోరీయుల ఆచారరీతిగా విగ్రహములను పెట్టుకొని అతడు బహూ హేయముగా ప్రవర్తించెను (21:25, 26).

అహాబు, భార్య విషయములో నిస్సారమైన ఎన్నిక ఇతర తప్పులకు నడిపించినది. అతని జీవిత వృత్తాంతము, అతని తప్పులనుండి మనం పాఠాలు నేర్చుకొను అవకాశాలను మనకందిస్తుంది.

### అహాబు పరిస్థితి ఏమిటి?

అహాబు సాధారణంగా తప్పు మోపబడ్డాడు, అయితే అతనిలో కొంత మంచిని దేవుడు చూచినట్లు మనం కనుగొంటాము. అతని జీవిత ఫలితాన్ని మనం ఆలోచించినట్లయితే మంచి చెడు రెండూ మనం గమనిస్తాము.

**అహాబు వివాహము యొక్క వ్యతిరేక ఫలితాలు**

చెడు ఏమిటి? యెజెబెలుతో ఆహాబు వివాహం ఎక్కడికి నడిపించింది? మూడు విశేషాలు ఉదహరించబడినవి.

*బయలు ఆరాధన* (1 రాజులు 16:31, 32). యెజెబెలుతో అహాబు వివాహము ఇశ్రాయేలులో బయలు ఆరాధనను వ్యాప్తి చేయుటకు నడిపించినది. యెజెబెలు బహూదేవతారాధకులలో సాధారణమైనది కాదు. సాధారణంగా, అనేక దేవతలున్నాయని నమ్మేవారు ఒక దేవతను ఎన్నుకొని, వారికి నచ్చిన ఇతరులను కూడ ఆరాధించుటకు ఇష్టపడుతుండటం కనిపిస్తుంది. దానికి విరోధంగా, యెజెబెలు, ఇశ్రాయేలీయులలో బయలు మతాన్ని వ్యాప్తి చేసి, యెహోవా ఆరాధనను తుడిచి పెట్టాలన్న తీర్మానం కలిగినది. ఆమె "యెహోవా ప్రవక్తలను నాశనము చేసెను" (1 రాజులు 18:4) అని మనకు చెప్పబడినది. కాబట్టి, ఆమె ప్రవక్తయైన ఏలీయాను చంప బెదిరించినప్పుడు (1 రాజులు 19:2). అది

ఊరకనే భయపెట్టటం కాదు.

బయలు ఆరాధన తేలికగా జయింపదగినది కాదు; అది యెహోవా ఆరాధనను బలహీన పరిచింది. వాస్తవానికి, అది కేవలం యెహూ, తరువాత కొందరి రాజుల నియంత్రణలో ఉత్తర రాజ్యములో తాత్కాలికంగానైనా – బయలు వాదము చివరకు అణచబడినది.

*నాబోతు ద్రాక్ష తోటను లాగుకొన్నాడు* (1 రాజులు 21:1–24). యెజెబెలుతో అహాబు వివాహాన్ని అనుసరించి, అహాబు తన భార్యయైన యెజెబెలు యొక్క నీతి బాహ్యమైన హీనస్థాయిని అంగీకరించవలసి వచ్చినది. ఇది నాబోతు ద్రాక్షతోటను అహాబు లాగుకొనుటను సాదోహరంగా వివరిస్తుంది.

ఈ కథ బాగా సుపరిచితమైనది. యెజ్రెయేలులో అహాబు కోటనానుకొని ఉన్న నాబోతు ద్రాక్ష తోటను అహాబు పొందాలని ఆశపడ్డాడు. అది పిత్రార్జితము కాబట్టి నాబోతు ఆ స్థలాన్ని అమ్ముటకు ఇష్టపడలేదు. తత్ఫలితంగా, అహాబు ఇంటికి వెళ్లి భంగపడ్డ చిన్నపిల్లవాడిలా, తాను కోరుకొన్నది దక్కనందున ముడుచుకొని పడుకొన్నాడు. యెజెబెలు అతనిని గమనించి చింతించవద్దని చెప్పినది. ఆమె దానిని అతనికి ఇప్పిస్తానని వాగ్దానం చేసి, నాబోతుకు విరోధంగా సాక్ష్యము పలుకుటకు "పనికిమాలిన మనుష్యులను" కుదుర్చుకొని, ఆ పనిని నెరవేర్చింది. నాబోతు "దేవునిని రాజును దూషించెనని" వారు చెప్పారు (వచనము 13). ఈ అబద్ధ సాక్ష్యపు మాటలు ఆధారంగా, ప్రజలు అతనిని నిందించి, రాళ్ళతో కొట్టి చంపారు. అప్పుడు అహాబు నాబోతు స్వాస్థ్యమైన ద్రాక్షతోటను వశ పరచుకొన్నాడు.

ఈ సంఘటన తరువాత, దేవుడు అహాబును గద్దించుటకు తన ప్రవక్తయైన ఏలీయాను పంపించాడు. ఏలీయా వచ్చి అహాబు సంతతివారు కొట్టివేయబడతారని మరియు "యెజ్రెయేలులో యెజెబెలును కుక్కలు తింటాయని" ప్రకటించాడు (వచనము 23) – భయంకరమైన ఈ ప్రవచనం 2 రాజులు 9:30–37 లో నెరవేరినది. నాబోతు ద్రాక్షతోటను ఆశపడినప్పటికి, అహాబు ఆ స్థితిని పొందుటకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు అయిష్టంగా ఉన్నాడు. మరోప్రక్క అతని భార్య, తను కోరుకొన్నది సాధించుటకు ఏమైనా చేయుటకు సిద్ధముగా ఉన్నది. ఆమె సాహసోపేతమైన యుక్తుల వలన, ఆమె మరియు అహాబు ఇద్దరు గద్దింపబడ్డారు.

*దేవుని ప్రవక్త చెప్పేది వినుటకు తిరస్కరించుట* (1 రాజులు 22). దేవుని ప్రవక్త చెప్పేది వినకుండుటకు అతని వివాహం కూడ ఒక కారణమయింది. యెహోవా ప్రవక్తలంటే యెజెబెలుకు ఎంత మాత్రమును గౌరవము లేదు, అందువలన ఆమె వైఖరి అహాబుపై ప్రభావం చూపింది.

కర్మేలు పర్వతము మీద దేవుని ప్రవక్తయైన ఏలీయాకు బయలు ప్రవక్తలకు మధ్య పోటికి అహాబు సాక్ష్యము (1 రాజులు 18). బయలు మరియు బయలు ప్రవక్తలపై, ఇశ్రాయేలీయులు దేవుని మరియు ఆయన ప్రవక్తయైన ఏలీయా విజయాన్ని అహాబు గమనించాడు, కాబట్టి అతడు బయలు ప్రవక్తలను చంపుటలో అంగీకారాన్ని తెలిపివుండవలసినది. తరువాత, మూడు సంవత్సరాలు వర్షలేమికి ముగింపు పలకటానికి ఏలీయా ప్రార్థించుటకు వెళ్లినప్పుడు (1 రాజులు 17:1; 18:1 చూడుము), అహాబును తన ఇంటికి వెళ్ళమన్నప్పుడు అహాబు ఏలియాకు విధేయత చూపాడు (1 రాజుల 18:41, 42, 44, 45).

అయితే మరొక సందర్భములో, దేవుని మాట వినుటకు అయిష్టాన్ని చూపాడు.

1 రాజులు 22 ప్రకారం, అతడు మరియు యూదా రాజైన యెహోషాపాతు సిరియనులకు వ్యతిరేకంగా యుద్ధానికి వెళ్లుతున్నారు. అహాబు పరిపాలన కాలములో, సిరియనులతో యుద్ధము చేయటం ఇది మూడవ సారి. వారు యుద్ధమునకు వెళ్ళక ముందు ఇద్దరు రాజులు ప్రవక్తల సలహా కొరకు చూసారు. వారు సిరియా మీదకు యుద్ధానికి వెళ్లినట్లయితే జయిస్తారని 400 మంది ప్రవక్తల గుంపు ప్రకటించారు; అయితే దేవుని నిజ ప్రవక్తయైన మీకాయ వేరే సందేశం కలిగి ఉన్నాడు. అతడు, "ఇశ్రాయేలీయులందరును కాపరిలేని గొఱ్ఱలవలెనే కొండలమీద చెదరియుండుట నేను చూచితిని" వారికి యజమానుడు లేడు; ఎవరి ఇంటికి వారు సమాధానముగా వెళ్లవలసినదని యెహోవా సెలవిచ్చెను" అని చెప్పెను (1 రాజులు 22:17), మికాయా ప్రవచనం అహాబు మరణమును ప్రవచించినట్లుండుటవలన, అహాబుకు కోపం వచ్చింది. మికాయను బందీ గృహమలో పడవేయమని స్పంధించాడు. జైలు అధికారులకు అహాబు "మేము క్షేమముగా తిరిగి వచ్చువరకు అతనికి కష్టమైన అన్నము నీళ్ళు ఈయుడని ఆజ్ఞ ఇచ్చెను" (1 రాజులు 22:27, 28). అప్పుడు అహాబు సిరియనులతో యుద్ధము చేయుటకు బయలుదేరాడు. దేవుని ప్రవక్త మాటలు వినుటకు అతడు తిరస్కరించినందున అతడు యుద్ధములో చంపబడ్డాడు (1 రాజులు 22:29–37).

**అహాబులో దేవుడు చూచిన కొంత మంచికి ఋజువు**

అహాబులో ఏం మంచి కనిపిస్తుంది? ఎడ్డీ క్లోయర్ ఇలా చెప్పాడు,

> [అహాబైతే] యెహోవా యొక్క ఆరాధనను అతడు వదలుకొన్నవాడు కాదు, అది అతడు తన పిల్లలకిచ్చిన పేర్లలో ప్రదర్శించబడుతుంది: యెహోరాము ("యెహోవా హెచ్చింపబడ్డాడు"), అహజ్యా ("యెహోవా బలవంతుడు"). ఓబద్యా అనే పేరుగల సేవకుని అతడు పెట్టుకున్నాడు. ఓబద్యా యెహోవాయందు భక్తిగల విశ్వాసి. ఈ విధంగా అహాబు, పేరులోను, చెప్పుకొనుటలోను యెహోవాను ఆరాధించువాడైయున్నాడు. అతని పాపము బయలుకొరకు యెహోవాను విసర్జించటం కాదు, కాని వారిద్దరిని అతడు సేవింప ప్రయత్నించాడు (18:21).[3]

దేవుడు అహాబు పట్ల ఓర్పు వహించాడు, ఎందుకంటే, అతనిలో కొంత మంచిని, ఇంకా ముందు జరగబోవు దానిని స్పష్టంగా చూచాడు కాబట్టి పాతనిబంధనలో దేవుడు అవిశ్వాసుల యొక్క అవిశ్వాస్యతను, అవిధేయతను తుడిచివేసినట్లు చూడటం మనకు అలవాటు. నిజంగా కొన్ని సార్లు ఆయన అలా చేశాడు[4] అయినప్పటికి, దేవుడు ప్రతిసారి తప్పుచేసిన వారిని నాశనం చేయలేదు, మరియు ఆయన అహాబుతో దయతో వ్యవహరించినట్లు కనిపిస్తుంది.

*యుద్ధాలలో విజయాలు* (1 రాజులు 20:13, 23–28). ఉదహరణకు, అహాబు యుద్ధానికి బయలు వెళుతుండుటను మనం చదువుతుండగా, అతడు ఓడింపబడతాడు అన్న ఎదురు చూపులతో మనం చదువవచ్చును. దానికి బదులు, సిరియనులతో చేసిన మొదటి రెండు యుద్ధాలలో అతడు విజయాలతో బయటపడ్డాడు. ఎందుకు? మొదటిసారి అహాబు బెన్హదదు పైకి యుద్ధానికి వెళ్లినప్పుడు, ప్రవక్త ఇలా చెప్పాడు "యెహోవా సెలవిచ్చునదేమనగా – ఈ గొప్ప దండంతయు నీవు చూచితివే; నేను యెహోవానని నీవు గ్రహించునట్లు నేడు దానిని నీచేతి కప్పగించెదను" (1 రాజులు 20:13). అప్పుడు అహాబు దేవుని మార్గదర్శకాలను అనుసరించి గొప్ప విజయాన్ని పొందాడు. సిరియాతో రెండవసారి యుద్ధము చేసిన సందర్భములో, ఇశ్రాయేలీయుల శత్రువులు ఇలా చెప్పారు. "వారి దేవతలు

కొండ దేవతులు గనుక వారు మనకంటె బలవంతులైరి. అయితే మనము మైదానమందు వారితో యుద్ధము చేసిన యెడల నిశ్చయముగా వారిని గెలుచుదుము" (1 రాజులు 20:23). "అప్పుడు దైవజనుడు ఒకడు వచ్చి ఇశ్రాయేలు రాజుతో ఇట్లనెను – యెహోవా సెలవిచ్చునదేమనగా – సిరియనులు యెహోవా కొండలకు దేవుడేగాని లోయలకు దేవుడు కాడని అనుకొందురు; అయితే నేను యెహోవానైయున్నానని మీరు తెలుసుకొనునట్లు ఈ గొప్ప సమూహమంతయు నీచేతికి అప్పగించెదను" (1 రాజులు 20:28). ఆహాబు దేవుని గూర్చి కొంత తెలుసుకొనునట్లు, దేవుడతనికి విజయాన్ని అనుగ్రహించాడు!

*అహాబు మారుమనస్సు* (1 రాజులు 21:27–29). నాబోతు ద్రాక్ష తోటను తీసుకొనిన తరువాత ప్రవక్తయైన ఏలీయా అహాబు, యెజెబెలుల మీద తీర్పును ప్రకటించినప్పుడు, అహాబు మారు మనస్సు పొందాడు, గ్రంథం ఇలా చెబుతుంది,

> అహాబు ఆ మాటలు విని తన వస్త్రములను చింపుకొని గోనెపట్ట కట్టుకొని ఉపవాసముండి, గోనెపట్టమీద పరుండి వ్యాకులపడుచుండగా యెహోవా వాక్కు తిష్బీయుడైన ఏలీయాకు ప్రత్యక్షమైన యీలాగు సెలవిచ్చెను. అహాబు నాకు భయపడి వినయముగా ప్రవర్తించుట చూచితివా? నాకు భయపడి అతడు వినయముగా ప్రవర్తించుటచేత ఆ అపాయము అతని కాలమునందు సంభవింపకుండ ఆపి, అతని కుమారుని కాలమునందు అతని కుటుంబీకుల మీదికి నేను దాని రప్పించెదను (1 రాజులు 21:27–29).

అహాబు మారుమనస్సును బట్టి దేవుడు అతనిని శిక్షించకుండ తన మనస్సు మార్చుకొన్నాడు.

**అహాబు జీవితపు విషాదకర ఫలితము**

చివరిలో, దేవుని ప్రవక్త మాట తిరస్కరించిన కారణాన అహాబు పాపములో మునిగి పోవటం స్పష్టంగా కనిపిస్తుంది (1 రాజులు 22) – సిరియా బాణము ద్వారా అతడు మరణించునట్లు దేవుడు అనుమతించాడు! మీకాయ యిచ్చిన సలహాను దిక్కరించి, అహాబు సిరియనులకు వ్యతిరేకంగా యుద్ధానికివెళ్లాడు. రాజుగా గుర్తించుట తప్పించుకొనుటకు (బహుశా మీకాయ ప్రవచనం అతడు నమ్మియుండియుండవచ్చును), అహాబు మారు వేషం వేసుకొన్నాడు. దేవుని తీర్పును తప్పించుకొను అతని ప్రయత్నం ఫలించలేదు. "పిమ్మట ఒకడు తన విల్లు తీసి గురి చూడకయే విడువగా అది ఇశ్రాయేలు రాజుకు కవచపు కీలు మధ్యను తగిలెను" (1 రాజులు 22:34ఎ), ఆ గాయము వలన అహాబు మరణించాడు. ఎంతవరకు నిరీక్షణ ఉంచదగునో అంతవరకు దేవుడు అహాబుతో పని చేసినట్లు కనిపిస్తుంది. పునరుద్ధరణ నిరీక్షణ ఉంచదగునో అంతవరకు దేవుడు అహాబుతో పని చేసినట్లు కనిపిస్తుంది. పునరుద్ధరణ నిరీక్షణ అంతా ఆవిరైనప్పుడు, దేవుడతనిని నాశనం చేశాడు.

అహాబుతో దేవుని సంబంధాన్ని తెలుపు సమీకరణను మనం ప్రయత్నించినట్లయితే, క్రిందివ్వబడిన వాటిలా అది కనిపిస్తుంది:

మంచి కొరకు అహాబు సాధ్యత
\+ అహాబుతో దేవుడు ఓర్పుగా పనిచేయుట
\+ పాపముతో అహాబు పట్టుదల
= అహాబు చివరి నాశనం

ఒక వేళ ఈ రోజు మంచి కొరకు మన సాధ్యతలను దేవుడు చూస్తున్నాడు మరియు ఉన్నతమైన ఫలితాలు చూడాలని మనతో పనిజేస్తున్నాడని మనం గమనించాలి. అయినప్పటికి, మనం పాపములో కొనసాగితే, మనం ఫలితాలను ఎదుర్కోవలసి ఉంటుంది – ఆ ఫలితం చివరి నాశనం!

## మన కొరకు పాఠాలు

*వృద్ధిపొందుచున్న పాపము అహాబు క్రమక్రమంగా ఇంకా ఇంకా దుష్టుడయ్యాడు.* అతని కథలో ప్రతి స్థితిలో, అతడు తీవ్రమైన, చివరకు ప్రాణాంతకమైన తప్పులు చేశాడు.

స్థితి 1: అవివేకపు వివాహము. అహాబు సమస్య, తను చెడు స్త్రీని – ముఖ్యంగా బయలును ఆరాధించు స్త్రీని[5] వివాహం చేసుకొనుటతో ప్రారంభమయింది. విశ్వాసానికి బయట ఉన్నవారిని వివాహం చేసుకోవటం, భయంకరమై సమస్యలు ఉత్పన్న మవుతాయని మనం హెచ్చరింపబడాలి. అవిశ్వాసులను వివాహం చేసుకోకుండ ఇశ్రాయేలీయులు ఆటంకరచబడినారు[6]. వారలా చేసినప్పుడు, విశ్వాసభ్రష్టత్వం సంభవించింది.[7] "అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి" (2 కొరింథీయులకు 6:14) అని క్రొత్తనిబంధన కాలములో క్రైస్తవులు హెచ్చరింపబడ్డారు. ఈ హెచ్చరిక కచ్చితంగా వివాహన్ని గూర్చి సూచించకపోయినా, మనం వివాహానికి అన్వయించవచ్చును. క్రైస్తవులు కాని వ్యక్తులను వివాహ భాగస్వాములుగా చేసికోవటంవలన, అనేక మంది క్రైస్తవులు అవిశ్వాసులవుతున్నారు, మరియు వారి పిల్లలు తప్పిపోతున్నారు.

స్థితి 2: బలహీనమైన వ్యక్తిత్వము అహాబు బలహీనత వలన అతని సమస్యలు కోనసాగినవి. రాజకీయ దృక్పథంలో చూస్తే, అతడు శక్తివంతమైన రాజై ఉండవచ్చును; అయితే మత దృక్పథంతో చూస్తే, మంచి కొరకు గొప్ప సామర్థ్యం కలిగిన వాడిగా కనిపించినప్పటికి, అతడు బహు బలహీనమైన వ్యక్తి. విషయాల కొరకు అతను తన భార్య వైపు తిరిగాడు, మలినమైన పనులు అతడు చేయుటకంటే, ఆమెను చేయనివ్వడం తేలిక. కథలో నితేమిటి? మనమే పరిస్థితులలో ఉన్నా, మనం దృఢంగా ఉండాల్సిన అవసరం ఉంది! పౌలు ఇలా వ్రాశాడు, "ఆయనయందు బలవంతులై యుండుడి" (ఎపెస్సీయులకు 6:10). ఒక వ్యక్తి అవిశ్వాసిని వివాహం చేసుకొన్నట్లయితే, ఉదాహరణకు, అతడు/ఆమె నిలిచిఉండాలి, విశ్వాసంగా నిలిచి ఉండాలి, మరియు ప్రతి విషయములో దేవుని ముందు పెట్టుకోవాలి; అదెంత కష్టమైనప్పటికి అలా చేయగలగాలి. ఒక వేళ, ప్రేమ, ఓర్పు, మంచి ఉదాహరణ, మరియు శ్రద్ధ కలిగిన బోధ ద్వారా అవిశ్వాసియైన భాగస్వామి తుదకు క్రీస్తు యొద్దకు రాబట్టబడవచ్చును (1 కొరింథీయులకు 7:16 చూడుము).

స్థితి 3: వినుటకు ఒప్పుకొనక పోవుట. దేవుని ప్రవక్తల మాటల వినకపోవుట వలన అహాబు సమస్య ఉచ్చ స్థితికి చేరింది. ఈనాడు మనం దేవుని సందేశకుల మాటలు వినుటకు ఇష్టపడక పోయినట్లయితే, మనం సమస్యలో పడతాము. తన పుస్తకమైన బైబిలులో తెలియజేసినట్లు, మనం దేవుని వాక్యం వినుటకు ఇష్టపడాలి. మనకు ఆయన వాక్యం యథార్థంగా బోధింపబడినప్పుడు, మనకు బోధిస్తున్న వారి మాటలు వినుటకు

మనం ఇష్టపడాలి మరియు దేవుని వాక్యం మనకేమి చేయమని చెబుతుందో దానికి మనం విధేయత చూపాలి. యేసు ఇలా చెప్పారు, "మీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి" (మార్కు 4;24ఎ; KJV); మరియు "మీరేలాగు నిలుచున్నారో చూచుకొనుడి" (లూకా 8:18ఎ; KJV). మనం రక్షింపబడాలనుకొంటే, మనం క్రీస్తు మాట వినాలి (మత్తయి 17:5) మరియు పెంతెకోస్తు రోజున ప్రజలు చేసినట్లు ఆయన వాక్యాన్ని "సంతోషంగా అంగీకరించాలి" (అపొస్తలుల కార్యములు 2:41; KJV).

*పాపము యొక్క ఫలితాలు.* తుదకు, అహాబు పాపము "తిరిగి కోలుకోలేని స్థితికి" అతనిని నెట్టివేసింది, మరియు అతని పాపం వలన తప్పించుకొనలేని ఫలితాలు అతడు పొందవలసి వచ్చినది. దేవుడు తన నిరీక్షణ కోల్పోయే వరకు అతనితో పనిజేసాడు; అప్పుడు దేవుడతనిని నాశనం చేశాడు. అహాబు కథపై ఆధారపడి, ఆయన అహాబుతో పనిచేసినట్లు, మనలను మంచి వ్యక్తులుగా, దేవునికి మంచి సేవకులుగా ఉండునట్లు చేయుటకు మనతో పనిజేస్తున్నాడని మనమర్థం చేసుకోవాలి. ఆయన దేవుడని మనకు బోధించాలని దేవుడు కోరుకొంటున్నాడు కాని ఆయన సహనం అనంతంగా ఉండదు. మనతో దేవుడు ఏమి చెబుతున్నాడో మనం నిరంతరంగా వినుటకు తిరస్కరించినట్లయితే, అహాబు అనుభవించినట్లే మనము అదే దుర్గతిని పొందాలి (2 థెస్సలొనీకయులకు 1:7–9).

లేఖనాలు చదివి విధేయత చూపుట ద్వారా అహాబు చేసిన తప్పులు మనం చేయకుండ తప్పించుకోవచ్చును. నీవింకా నీ భాగస్వామిని ఎన్నుకొనక పోయినట్లయితే, నీ విశ్వాసాన్ని పంచుకోగలిగిన ఒకరిని వివాహ మాడుటకు నిశ్చయించుకో. సాతాను శోధనలు అడ్డుకొనుటకు, మనలో ప్రతి ఒక్కరం కష్టపడాలి. మరియు దేవుడు తన వాక్యము ద్వారా మనతో ఏమి చెబుతున్నడో దానిని వినుటకు మనం ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి.

నీవు ఎలా వింటున్నావు? కొందరు సరిగా వినలేరు. అలాంటి వారికి శబ్దయంత్రం కావాలి. అదేవిధంగా, చాలామంది ఆత్మీయంగా వినలేక పోతున్నారు. దేవుడు మాట్లాడుతున్నప్పటికి, వారు వినలేకపోతున్నారు. నేడు దేవుడు తన వాక్యము ద్వారా "ఇదే అనుకూల సమయము, ఇదే రక్షణ దినము" (2 కొరింథీయులకు 6:2) అని నీతో మాట్లాడుతున్నాడు. నీవు ఆయన మాట విని సువార్తకు లోబడుతావా?

---

సూచనలు

[1]ఉదాహరణకు, అహాబు 10,000 మంది సైనికులతో, 2,000 రథాలతో క్రీ.పూ. 853లో క్వార్కర్ యుద్ధములో పాల్గొన్నట్లు, సల్మనేసర్–III ఉద్యమం సూచిస్తుంది ఉద్యమం సూచిస్తుంది. (Jack P. Lewis, *Archaeology and the Bible* [Abilene, Tex.: Biblical Research Press, 1975], 50.) [2]అధిక శాతం గ్రంథం అహాబు పాలనను గూర్చి చెప్పింది, ఎందుకంటె, ప్రవక్తయైన ఏలియా కార్యక్రమాలు కూర్పు ఎక్కువగా ఉండటం వలన ఈ పుస్తకములో తరువాత ఏలీయాను గూర్చి రెండు పాఠాలు కనిపిస్తాయి. [3]Eddie Cloer, "Ahab: A Marriage Made in Hell," in "Old Testment Portraits of Life," *Truth for Today*. [4]ఉదాహరణకు, నాదాబు, అబీహుల నాశనం (లేవీకాండము 10:1, 2) మరియు "ఉజ్జామరణ ం" (2 సమూయేలు 6:6, 7) చూడుము. [5]అహబు వివాహము, "తప్పు కారణము కొరకు రూపుదిద్దుకొంది, తప్పు సంబంధం ద్వారా నియంత్రించబడినది, మరియు తప్పు మతం ద్వారా చెరచబడినది," అందువలన క్లోయర్ దానిని "నరకములో చేయబడిన వివాహమని" వర్ణించాడు (Cloer, 46). [6]ద్వితీయోపదేశకాండము 7:3, 4; నిర్గమకాండము 34:14–16 చూడుము. [7]నెహెమ్యా 13:27 చూడుము. అవిశ్వాసులతో అంతర్వివాహ సంబంధాలవలన కలుగు ఇతర వ్యతిరేక ఉదాహరణలు, ఆదికాండము 6:1, 2 మరియు సంఖ్యాకాండము 25:1–3లో ఉన్నట్లు చూడవచ్చును.